## కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, మహనీయుల ఫోటోలు పంపిణీ

### కస్తూరి సేవలు హర్షణీయం



**నాంపల్లి జనవరి 27 (సూర్య టుడే)**
నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి, ,దామెర, చిట్టంపహాడ్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకి కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ సహకారంతో ఫౌండేషన్ సభ్యులు నాంపల్లి సతీష్ నోట్ బుక్స్, మహనీయుల ఫోటోలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. పాఠశాలల ప్రధనోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు,పంగ ఈశ్వర్, పొలగోని శ్రీకాంత్,పోలగోని నాగరాజు వివిధ గ్రామాల స్థానికులు ఊరిపక్క వెంకటయ్య, కటిక సైదులు, గోపు సాయి,నలమాల నరేష్,నల్లగాసు శ్రీశైలం,తళ్ళోజు ప్రవీణ్ చారి,ఉగ్గపల్లి ఈశ్వర్, అబ్బనబోయిన అశోక్,కానుగుల సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రికార్డులో.. ప్రతి రైతుకు రైతు భరోసా అమలు చేస్తాం


### - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**యాచారం.సూర్య న్యూస్ (జనవరి 27) : .**
యాచారం మండలంలోని అన్ని గ్రామాల రైతులకు భూభారతి రికార్డు ప్రకారం రైతు భరోసా చెల్లిస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి రైతులకు సూచించారు. సోమవారం రోజున మొండిగౌరెల్లి గ్రామపంచాయతీ ఐదో వార్డు సభ్యులు ఎట్టి లక్ష్మయ్య రైతు భరోసా మండలంలోని చాలామంది రైతులకు రాళ్లు రప్పల పేరుతో రైతు భరోసా లబ్ధిదారుల జాబితా నుండి తొలగించబడిందని. రైతుల.గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా. ఎమ్మెల్యే, అధికారులకు తక్షణమే మరోసారి సర్వే చేయించి అరులైన ప్రతి ఎస్సీ, బీసీ, రైతులందరికీ రైతు భరోసా జాబితాలో చేర్చాలని అన్నారు. రాళ్ల రప్పల పేరుతో చాలామంది బీద రైతులకు అన్యాయం జరుగుతుంది. కావున అధికారులు రైతులను .దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ పంపిణీ చేసిన అసైన్డ్ భూముల రైతులందరికీ ఒక ఎకరా నుండి మూడు ఎకరాల లోపు రైతులందరికీ . రైతు భరోసా చెల్లించే విధంగా మండల తాసి ల్దార్లు. అగ్రికల్చర్ ఆఫీసర్లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వమిచ్చిన భూములలో కొంతవరకు గుట్టలు రాళ్లు ఉన్న సాగు చేసే.మిగతా భూములకు తప్పకుండా రైతు భరోసా జాబితాలో ప్రతి రైతును చేర్చాలని గుర్తు చేశారు. అధిక శాతం ప్రభుత్వ భూములు బీద కుటుంబాలకే ఉంటాయని వారిని దృష్టిలో ఉంచుకొని తగు న్యాయం చేయాలని కోరారు. అధిక భూములు ఉన్న దానికులకే భరోసా వచ్చే అవకాశం..ఉండడం చేత వారికే రైతు బంధు వెళ్లే మార్గం ఉందని కావున బీద రైతులందరినీ రైతు భరోసా జాబితాలో చేర్చాలని కోరారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో సందర్శించిన జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

- అకస్మాత్తుగా తనిఖీ అధికారులతో సమీక్ష
- ప్రజా అవసరాల పనులు నిత్యం పర్యవేక్షించాలి





**యాచారం, సూర్య న్యూస్ (జనవరి 27):**
గ్రామాల్లోని అధికారులు నిర్వహిస్తున్న పనులు పర్యవేక్షణపై జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి ఆకస్మికంగా సోమవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి అనంతరం ఎంపీడీవో నరేందర్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి సీఈవో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో త్రాగునీరు సౌకర్యం, పారిశుద్ధ్యం, నర్సరీల నిర్వహణ, ఉపాధి హామీ పనుల కోసం చేపట్టే ప్రణాళికలు, ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల కోసం స్వీకరిస్తున్న దరఖాస్తుల వివరాలు ఇతర అంశాలను అధికారులను సీఈఓ అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని అధికారులు ప్రజా అవసరాలకు అనుగుణంగా చేపట్టే అన్ని కార్యక్రమాలను నిత్యం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రధానంగా సమావేశంలో ప్రభుత్వ నాలుగు సంక్షేమ పథకాలపై గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వం నిబంధనల మేరకు వాటిపై సమీక్ష నిర్వహించాలన్నారు. రానున్న ఎండాకాలం దృష్ట్యా అన్ని గ్రామాల్లో మెరుగైన నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీల పరిధిలోని ముఖ్యమైన వాటిని పరిరక్షించాలన్నారు. ఉపాధి హామీ పథకానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల్లోని నర్సరీ నిర్వహణ సవ్యంగా ఉండేలా మొక్కల పెంపకం పట్ల చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీల్లోని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా యువజన కార్యదర్శిగా నరేష్ పాటిల్



**జహీరాబాద్ సూర్య న్యూస్ జనవరి 27**
సంగారెడ్డిలో జరిగిన వీర శైవ లింగాయత్ జిల్లా సమావేశంలో నరేష్ పాటిల్ను సంగారెడ్డి జిల్లా యువజన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు, యువజన అధ్యక్షులు మల్లికార్జున్, కార్యనిర్వాయక అధ్యక్షులు ప్రశాంత్ పాటిల్, మరియు జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అంకితం

- 30 సం.లు ఉద్యమ ప్రస్తావన - రాజకీయాలలో తనదైన ముద్ర
- ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు ఉద్యమం ఆగదు
- జేఏసీ నియోజకవర్గ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్, బండి మీద కృష్ణ





**యాచారం సూర్య న్యూస్ ( జనవరి 27):.** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు, పద్మశ్రీ అవార్డు ప్రకటించడం తెలుగు రాష్ట్ర ప్రజలు హర్షణీయం. సోమవారం జేఏసీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్, గౌరవ బోసు పల్లి ప్రతాప్, మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆయన నివాసములో పుష్పగుచ్ఛంతో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏబిసిడి వర్గీకరణ సాధించే వరకు ఈ పోరాటము ఆగదని మాదిగ కార్యకర్తలతో మాట్లాడారు. ఫిబ్రవరి 7న లక్షతప్పులతో కవులు, కళాకారులు, మేధావులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు లక్షలాదిగా కదలి రావాలని కోరారు. దేశ రాజకీయాలలో ఎమ్మార్పీస్ ఉద్యమం చాలా కీలకమైనదని కార్యకర్తలకు తెలిపారు. దేశంలో ప్రతి ఒక్క రాజకీయ పార్టీ ఎమ్మార్పీఎస్ కు అండగా ఉందని తెలియజేశారు. కానీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏబిసిడి వర్గీకరణ పై మాటే తప్పు.. వర్గీకరణ పై సుప్రీంకోర్టుకు ప్రకటన చేయకపోవడంపై ఆయన తప్పు పట్టారు. వర్గీకరణ సాధించేవరకు మాదిగ ఉపకులాలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్నాటి యాదయ్య, పెద్ది గారి శ్రీకాంత్, పల్నాటి సుధాకర్, మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, జోగు అంజయ్య, తాండ్ర అంబేద్కర్, ఏర్పుల శ్రీను, దంచుక బిక్షపతి, కొండిగారి బుచ్చి రాములు, ఊరి పక్క యాదయ్య, సదువేల యాదగిరి, పంతంగి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణాన్ని సందర్శించిన రాయికోడ్ వైస్ చైర్మన్




**జహీరాబాద్** మున్సిపాలిటీ పరిధిలోని మహేంద్ర రెసిడెన్సీ కాలనీలో నూతనంగా నిర్మించబోతున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణాని రాయికోడ్ వీరభద్ర ఆలయ వైస్ చైర్మన్ భీమన్న ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహేంద్ర రెసిడెన్సి కాలనీలో పోచమ్మ తల్లి ఆలయం నిర్మించడం శుభ పరిణామం అన్నారు. తన వంతు సహకారంగా నూతన ఆలయ నిర్మాణానికి దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో మాట్లాడి నిధులు అందే విధంగా సహకరి స్తానని కాలని వాసులకు మాటిచ్చారు.కాలనీ వాసులు బీమ్మన్నని శాలువాతో సత్కరించి ధన్యవాదా లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయికోడ్ మాజీ మార్కెటింగ్ చైర్మన్ శివ, మల్లేష్ బసవరాజ్ అంజయ్య జనార్ధన్ అశోక్ రాములు చంద్రన్న దక్షిణామూర్తి ప్రహ్లాద్ రాములు నాగప్ప సురేష్ దశరథ్ రెడ్డి కిష్టన్న రమేష్ ప్రవీణ్ పాటిల్ భూపతి రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు షాద్ నగర్ లో, చుట్టుపక్కల కొన్ని గ్రామాలలో కరెంటు కోత



**కావున అందరు వినియోగదారులు సహకరించగలరు : టి జి ఎస్ పి డి సి ఎల్ ఏఈ**

**షాద్నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి:** నేడు 28.01.2025 (మంగళవారం) ఉదయం 10:00 నుండి 05:00 గంటల వరకు 33 కే వి/11 కేవీ షాద్ నగర్ సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కారణంగా మరియు చెట్ల నరికివేత పనుల కారణముగా షాద్ నగర్ లోని అన్ని కాలనీలలో, ఫరూక్ నగర్, నాగులపల్లి, రాసుమల్లగూడెం, సోలిపూర్, సాయిబాలాజీ టౌన్ షిప్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. అని ఓ ప్రకటనలోఏ ఈ, షాద్ నగర్ తెలిపారు.

## మృతి చెందిన ఆములమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం




**సాయి సూర్య టుడే న్యూస్ (జనవరి 27)**
కేశంపేట:- మండల పరిధిలో కొత్తపేట గ్రామానికి చెందిన నిడదవెల్లి రాములమ్మ మృతి చెందింది ఈ విషయాన్ని తెలుసుకున్న పాలాది శ్రీనివాస్ గారు 5000 రూపాయలు మృతురాలి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో తట్టపల్లి నరసింహ దాన గళ్ళ మహేష్ బాలు కార్తీక్ చరణ్ శివ పాల్గొన్నారు.

## చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ కు ఘనంగా సన్మానం



**చండూర్ జనవరి 27 (సూర్య టుడే):** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న పదవి విరమణ ఆదివారం రోజు పూర్తైన సంద ర్భంగా ఘనంగా సన్మానించారు. ఆయన దిగ్విజయంగా ఐదు సంవత్సరాలు పూర్తి కాలం చేసుకున్న శుభ సం దర్భంగా ఇవే మా హార్థిక శుభాకాంక్షలు, ప్రజా మన్ననలు పొందిన మీరు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో తెలం గాణ జాగృతి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ కె లతీఫ్, చండూరు మున్సిపాలిటీ 4వ వార్డు అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మొగుదాల వెంకన్న, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## హాయత్ నగర్ లోని నారాయణ పాఠశాలలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హయత్ నగర్ జనవరి 27 (సూర్య టుడే):**
నారాయణ పాఠశాలలో ఆదివారం రోజు ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నారాయణ ఏ. జి. యం. రవీంద్రబాబు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య రెడ్డి, జెండా ఎగురవేశారు. పాఠశాల నిబంధనల ప్రకారం గౌరవ వందనాలు అగ్ని, నాగ్ , పృధ్వి, త్రిశూల్ హౌస్ తో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థినులు స్వాతంత్ర్య - సమరయోధుల వేషధారణలో వచ్చారు, వారి యొక్క గొప్పతనాన్ని గురించి గుర్తు చేస్తూ ముఖ్య అతిథి ఎ.జి.యం. రవీంధ్రబాబు మాట్లాడారు. విద్యార్థులు వినోద కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ- ఛాంప్స్ కో ఆర్డినేటర్ వాణి, వైస్ ప్రిన్సిపాల్ మానస, ఈ - కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, పాఠశాల ఎ. ఓ. చంద్రశేఖర్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేరుకే ఓపెన్ ఫోరం అంత దాచుడే తినేటోనికి దోచిపెట్టుడు



ట్రాక్టర్ లో తీసుకెళ్లి గుట్టపైన తగలబెట్టిన మొక్కలు ఫొటోలతో ఓపెన్ పోరంలో హజరైన గ్రామస్తులు రిపోర్టర్ అడిగిన సమాచారమివ్వని క్యు సి పస్సిఉద్దీన్



**చండూర్ జనవరి 27 (సూర్య టుడే):** చండూర్ మండలంలో ఉపాది హామీ పనులు హుష్ కాకి ఓపెన్ పోరంలో బట్టబయిలైన అవకతవకలు. చండూరు మండలంలోని జరిగిన ఉపాధి హామీ పనులు అంత డొల్లగా మారాయి, జరగని, పనులు జరిగినట్లుగా బిల్లులు రాసి నిధులను పక్కదారి పట్టించారని ఆరోపణలు వెల్లువచ్చాయి. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఓపెన్ పోరంలో ఫాలో అవినీతి అక్రమాలు అవకతకాలు బట్టబయలు. అనేకంగా పరిశీలిస్తే ఒకే రకమైన ఒక అవ కతవకలు వెలుగు చూశాయి. తుమ్మలపల్లి డిమాండ్ నోట్ మైంటైన్ లేదు గతంలో చెప్పినప్పటికీ మార్పురాలేదు. పెళ్లికాని అమ్మాయి లకి జాబ్ కార్డ్ ఇచ్చారు. పనికి వెల్లగా పెయిమెంట్ చేశారు. క్రిమీటోరియా 1000 మొక్క లు కానీ 450 ఉన్నవి.వీటికి బిల్ చేశారు. చనిపోయిన మొక్కలకు బిల్ చేయటమే కాకుండా,మత్యకారుల సొసైటీ ఉంటేనే ఫిష్ పొంఫ్ నిర్వహించాలి. కానీ తుమ్మలపల్లిలో పీల్డ్ అసిస్టెంట్ లేనందున గ్రామసభలో టీ.ఏ యాదయ్య ఆడింది ఆట పాడింది పాట ఇతను గ్రామ సభకు హాజరుకాలేదు. గత ఓపెన్ పోరంలో ఇతని అవకతవకలపై వేళ్ళు వెత్తాయి అయినను అతనిపై చర్యలు లేవు మొక్కల్ని ట్రాక్టర్ లో తీసుకెళ్లి ఒక దుంపుగా తగలబెటారు. గ్రామస్థులు ఫోటోల ద్వార ఆధారాలు చూపించారు. పని దినములకంటే ఎక్కువ బిల్లు చేయటం. ఒకె కుటుంబానికి రెండు జాబ్ కార్డ్స్ పెళ్లి కానివారు కు జాబ్ కార్డ్స్, బోర్డులు లేకుండానే బిల్లులు. మొక్కలు లేవు గుంతలు లేవు బిల్లులు మాయం. నామ మాత్రంగా ఓపెన్ ఫోరమ్ ముగింపు. ఈ కార్యక్రమంలో నవీన్. కుమార్ ప్రైసైడింగ్ అధికారి, వేణుగోపాల్. డీవివో పస్సిఉద్దీన్. క్యూ సి, గౌతమి మేనేజర్ వి.ఐ.జి, రాంరెడ్డి ఎంపీడీఓ, శ్రీనివాస్ ఏ.పీ.వో, వెంకన్న ఎస్ ఆర్పీ, టీఏ, పి.ఎస్.ఎస్, ఎఫ్. ఏ లు, డీఆర్ పి లు, పాల్గొన్నారు.

